# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

epaper:vishalabharati.com

గురువారం, హైదరాబాద్ 31.07.2025 | 24 క్యారెట్లు 10,049.00 | కిలో వెండి 1,27,100 | 30 °C | సంపుటి:3 | సంచిక:213

www.vishalabharati.com


## మామూలు మరిగిన పోలీసులు!



3 లో




## ఉప ఎన్నిక.. కాంగ్రెస్ అభ్యర్థిగా ఎవరు?

### రాష్ట్రంలో మరోసారి ఉపఎన్నిక రాబోతుంది

- ఈ బైపోల్ తో రాష్ట్ర రాజకీయాలు మరో లెవల్ కి వెళ్లే అవకాశం
- కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల మధ్య తీవ్రస్థాయిలో డైలాగ్ వార్
- జూబ్లీహిల్స్ లో ఎవరు పైచేయి సాధిస్తారనేది ఆసక్తికరంగా మారింది
- 2023 అసెంబ్లీ ఎన్నికల్లో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో బీఆర్ఎస్ సత్తా
- జూబ్లీహిల్స్ ఉపఎన్నిక రానున్న నేపథ్యంలో కాంగ్రెస్ ఇప్పటికే ఫోకస్
- గతంలో ఇదే స్థానం నుంచి ఎంఐఎం పార్టీ అభ్యర్థిగా నవీన్ యాదవ్ పోటీ

2 లో

రాష్ట్రంలో మరోసారి ఉపఎన్నిక రాబోతుంది. ఈ బైపోల్ తో రాష్ట్ర రాజకీయాలు మరో లెవల్ కి వెళ్లే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది. ఇప్పటికే కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల మధ్య తీవ్రస్థాయిలో డైలాగ్ వార్ నడుస్తోంది. ఇలాంటి పరిస్థితుల మధ్య గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఎవరు పైచేయి సాధిస్తారనేది ఆసక్తికరంగా మారింది.

- విశాలభారతి, స్టేట్ బ్యూరో



## రాష్ట్రంలో కొత్తగా మరో డిస్కమ్: సీఎం

- విద్యుత్ విభాగం ప్రక్షాళన చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు
- రాష్ట్రంలో కొత్తగా మరో డిస్కమ్ ఏర్పాటు చేయాలి
- కొత్తగా ఏర్పాటు చేసే డిస్కమ్‌కు వ్యవసాయ ఉచిత విద్యుత్
- రాష్ట్రమంతా ఒకే యూనిట్ గా కొత్త డిస్కమ్ పరిధి ఉండాలి
- రుణాలపై వడ్డీ భారం తగ్గించేందుకు వెంటనే ప్రణాళిక సిద్ధం చేయాలి

విశాలభారతి, స్టేట్ బ్యూరో: రాష్ట్రంలో విద్యుత్ విభాగం ప్రక్షాళన చేసేందుకు అవసరమైన సంస్కరణలు అమలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఇందులో భాగంగా రాష్ట్రంలో కొత్తగా మరో డిస్కమ్ ఏర్పాటు చేయాలని, అందుకు

మిగతా 2 లో



## నాగార్జున సాగర్ వద్ద ఉప్పొంగుతున్న కృష్ణమ్మ

- నాగార్జున సాగర్ ఉప్పొంగి ప్రవహిస్తోంది
- నాగార్జున సాగర్ లో పూర్తి స్థాయి నీటి మట్టానికి నీరు చేరుకుంది
- దాదాపు 18 ఏళ్ల తర్వాత జులై నెలలో సాగర్ పూర్తి స్థాయిలో నిండిపోయింది
- ఎగువన కురుస్తున్న భారీ వర్షాలతో వరద భారీగా నమోదవుతోంది
- దీంతో ప్రస్తుత సాగర్ పూర్తి స్థాయి నీటిమట్టం 590 అడుగులకు చేరింది
- - మొత్తం 8 గేట్లు 8 ఫీట్లు పైకి ఎత్తి 68 వేల క్యూసెక్కుల నీరు దిగువకు

2 లో

## గొర్రెల స్కాం.. తలసాని మాజీ ఓఎస్డీ అరెస్ట్

- గొర్రెల పంపిణీ స్కామ్‌లో మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మాజీ ఆ ఓఎస్డీ అరెస్ట్
- భారత రాష్ట్ర సమితి ప్రభుత్వ హయాంలో జరిగిన రూ. 700 కోట్ల గొర్రెల పంపిణీ కుంభకోణం
- మనీ లాండరింగ్ జరిగిందన్న ఫిర్యాదులతో సోదాలు నిర్వహించారు
- కల్యాణ్ ఇంట్లో పెద్ద ఎత్తున నగదు లభించింది
- సోదాల తర్వాత కల్యాణ్ కుమార్ ను అరెస్టు చేసారు
- హైదరాబాద్‌లో ఎనిమిది స్థలాలలో సోదాలు నిర్వహించింది

2 లో





## విద్యార్థులకు ఉచితంగా స్పోర్ట్స్ సూట్, షూస్

- ప్రభుత్వం రాష్ట్ర విద్యా వ్యవస్థలో కీలక సంస్కరణలు
- మెరుగైన విద్యను అందించేందుకు అవసరమైన చర్యలు చేపట్టింది
- విద్యార్థుల కోసం అనేక రకాల కార్యక్రమాలు అమలు చేస్తోంది
- కార్పొరేట్ స్కూళ్లకు ధీటుగా ఉండేలా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు
- పాఠశాలలో అన్ని హంగులు కల్పించేలా ప్రభుత్వం నిర్ణయం
- విద్యార్థినిలకు స్పోర్ట్స్ సూట్, షూస్ ఉచితంగా ఇవ్వాలని నిర్ణయించింది

2 లో

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
గురువారం
31.07.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com
vishalabharathi Telugu Daily



## నాగోల్ ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన మొహమ్మద్ మాఖ్బౌల్ జానీ



**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**
రాచకొండ కమిషనరేట్ పరిధిలో ఉన్నటువంటి పోలీస్ ఇన్స్పెక్టర్లను రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు ఇటీవల బదిలీ చేయడం జరిగింది, బదిలీలో భాగంగా నాగోల్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహించిన సూర్య నాయక్ ను ఉద్యోగ రీత్యా బదిలీ అయ్యారు. బుధవారం ఉదయం నాగోల్ ఇన్స్పెక్టర్ గా మొహమ్మద్ మాఖ్బౌల్ జానీ నాగోల్ పోలీస్ స్టేషన్ ల్లో రిజిస్టర్ నందు సంతకం చేసి బాధ్యతలను స్వీకరించడం జరిగింది.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక..
# కాంగ్రెస్ అభ్యర్థిగా ఎవరు?



**త్వరలోనే బైపోల్..!**
2023 అసెంబ్లీ ఎన్నికల్లో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో బీఆర్ఎస్ సత్తా చాటిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుంచి మాగంటి గోపినాథ్ విజయం సాధించారు. అయితే అనారోగ్యంతో ఆయన ఇటీవలే మృతి చెందారు. దీంతో ఈ స్థానానికి ఉపఎన్నిక రావటం ఖాయమైపోయింది. రాబోయే రోజుల్లో ఎన్నికలు జరిపేందుకు ఎన్నికల సంఘం నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉంటుంది.
జూబ్లీహిల్స్ స్థానానికి ఉపఎన్నిక రానున్న నేపథ్యంలో అధికార కాంగ్రెస్ ఇప్పటికే ఫోకస్ పెట్టేసింది. ఎలాగైనా ఈ స్థానంలో గెలిచి సత్తా చాటాలని భావిస్తోంది. సాధారణ ఎన్నికల్లో గ్రేటర్ పరిధిలో ఖాతా తెరవలేకపోయిన ఆ పార్టీ ఆ తర్వాత కంటోన్మెంట్ లో వచ్చిన ఉప ఎన్నికలో విజయం సాధించింది. దీంతో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఖాతా తెరిచినట్లు అయింది. ఈ క్రమంలోనే జూబ్లీహిల్స్ లోనూ విజయం సాధించి నగరంలో పట్టు పెంచుకోవాలని చూస్తోంది.

**అభ్యర్థి ఎవరు?**
మొన్నటి ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన అజహరుద్దీన్ మరోసారి బరిలో నిలిచే అవకాశం ఉంది. ఆయన కూడా టికెట్ పై భారీగానే ఆశలు పెంచుకున్నారు. మరోసారి తనకే అవకాశం ఇవ్వాలని కోరుతున్నారు. పార్టీ కూడా ఆయన పేరును ప్రధానంగా పరిశీలిస్తోంది. అజహరుద్దీన్ మాత్రమే కాకుండా పీజేఆర్ కుమార్తె విజయారెడ్డి, నవీన్ యాదవ్, రోహిన్‌రెడ్డితో పాటు పలువురు నేతలు కూడా టికెట్ కోసం ప్రయత్నాలు చేస్తున్నారు.
గతంలో ఇదే స్థానం నుంచి ఎంఐఎం పార్టీ అభ్యర్థిగా నవీన్ యాదవ్ పోటీ చేశారు. ఇక ఇదే టికెట్ పై మరో నేత ఫిరోజ్ ఖాన్ కూడా ఆశలు పెంచుకుంటున్నారు. అజహరుద్దీన్ కు టికెట్ రాకపోతే. తన పేరును పరిశీలించాలని కోరుతున్నారు. త్వరలోనే అభ్యర్థిని ఖరారు చేసే విషయంపై కాంగ్రెస్ కసరత్తు చేస్తోంది. ఢిల్లీ పెద్దల ఆమోదం తర్వాత అభ్యర్థి పేరును అధికారికంగా ప్రకటిస్తారు.

**పక్కాగా ప్లాన్!**
జూబ్లీహిల్స్ ఉపఎన్నిక కోసం అభ్యర్థి ఖరారు చేసే విషయంలో కాంగ్రెస్ అధినాయకత్వం కసరత్తు చేసేసింది. ప్రత్యేకంగా కమిటీలు కూడా ఏర్పాటు చేస్తూ స్థానికంగా బలపేతమయ్యేలా కార్యాచరణను సిద్ధం చేస్తోంది. తాజాగా ముగ్గురు మంత్రులకు ఇంఛార్జ్ బాధ్యతలను అప్పగించింది. అంతేకాకుండా 20 మంది కార్పొరేషన్ చైర్మన్లను రంగంలోకి దింపాలని నిర్ణయించింది.
వీరంతా కూడా ముగ్గురు మంత్రుల ఆధ్వర్యంలో పని చేయనున్నారు. మంత్రులు పొన్నం, వివేక్, తుమ్మల ఈ వ్యవహారాలను పర్యవేక్షించనున్నారు. పకడ్బందీ ప్లాన్ తో ముందుకెళ్లాలని నిర్ణయించిన కాంగ్రెస్ అధినాయకత్వం%ౌ% అందుకు తగ్గట్టుగానే వ్యూహాలు, ప్రతివ్యూహాలను రచించే పనిలో పడింది. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో మొత్తం 3,87,206 మంది ఓటర్లు ఉన్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఈ నియోజకవర్గంలో పోలింగ్ శాతం 47.49 నమోదైంది. ఈ నియోజకవర్గం నుంచి మాగంటి గోపీనాథ్ వరుసగా 3 పర్యాయాలు విజయం సాధించారు. 2023 ఎన్నికల్లో మాగంటి 80,549 ఓట్లు సాధించగా సమీప కాంగ్రెస్ అభ్యర్థి అజాహరుద్దీన్కు 64,212 ఓట్లు దక్కిన సంగతి తెలిసిందే!.

# రాష్ట్రంలో కొత్తగా మరో డిస్కమ్: సీఎం

- విద్యుత్ విభాగం ప్రక్షాళన చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు
- రాష్ట్రంలో కొత్తగా మరో డిస్కమ్ ఏర్పాటు చేయాలి
- కొత్తగా ఏర్పాటు చేసే డిస్కమ్‌కు వ్యవసాయ ఉచిత విద్యుత్
- రాష్ట్రమంతా ఒకే యూనిట్ గా కొత్త డిస్కమ్ పరిధి ఉండాలి
- రుణాలపై వడ్డీ భారం తగ్గించేందుకు వెంటనే ప్రణాళిక సిద్ధం చేయాలి



(మొదటి పేజీ తరువాయి)
అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఎన్ పి డీసీఎల్ , ఎస్పీడీసీఎల్ తో పాటు కొత్తగా ఏర్పాటు చేసే డిస్కమ్ కు వ్యవసాయ ఉచిత విద్యుత్, 200 యూనిట్ల ఉచిత గృహ విద్యుత్, స్కూళ్ళు కాలేజీలకు ఉచిత విద్యుత్ పథకాలన్ని కొత్త డిస్కమ్ పరిధిలోకి తీసుకు రావాలని సూచించారు. రాష్ట్రమంతా ఒకే యూనిట్ గా కొత్త డిస్కమ్ పరిధి ఉండాలని ముఖ్యమంత్రి పలు సూచనలు చేశారు.
దీంతో ఇపుడున్న డిస్కమ్‌ల పనితీరు మెరుగుపడుతుందని, జాతీయ స్థాయిలో రేటింగ్ పెరుగుతుందని అన్నారు. డిస్కమ్‌ల ఆర్థిక స్థితి గతులను మెరుగుపరిచేందుకు సంస్కరణలు తప్పనిసరని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. డిస్కమ్‌ల పునరవ్యవస్తీకరణతో పాటు విద్యుత్ సంస్థలపై ఇప్పుడు ఉన్న రుణ భారం తగ్గించాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు.
రుణాలపై వడ్డీ భారం తగ్గించేందుకు వెంటనే ప్రణాళిక సిద్ధం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. 10 శాతం వరకు వడ్డీ పై తీసుకున్న రుణాలతో డిస్కమ్ లు డీలా పడ్డాయని.. ఈ రుణాలను తక్కువ వడ్డీ ఉండేలా రీ స్ట్రక్చర్ చేసుకోవాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు కళాశాలలతో పాటు ప్రభుత్వ కార్యాలయాల్లో సోలార్ విద్యుత్ వినియోగాన్ని అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలపై సోలార్ ప్లాంట్స్ ఏర్పాటు చేయాలని, జిల్లాలవారీగా అనువైన భవనాలను గుర్తించే బాధ్యతను ఆయా జిల్లాల కలెక్టర్లకు అప్పగించాలని అధికారులకు సూచించారు.
యుద్ధ ప్రాతిపదికన అందుకు అవసరమైన ప్రణాళికలు రూపొందించాలన్నారు. ఇంధన శాఖపై జూబ్లీహిల్స్ నివాసంలో అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమీక్ష నిర్వహించారు. ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్, సీఎం స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డి, జెన్కో సీఎండీ హరీష్, టీజీ ఎస్పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్, టీజీ ఎన్ పి పిడీసీఎల్ సీఎండీ వరుణ్ రెడ్డి, సింగరేణి సీఎండీ బలరాం, టీజీరెడ్కో విసి అండ్ ఎండీ అనిల్, ఇతర ఉన్నతాధికారులు ఈ సమావేశం లో పాల్గొన్నారు.

# గొర్రెల స్కాం.. తలసాని మాజీ ఓఎస్డీ అరెస్ట్

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**
గొర్రెల పంపిణీ స్కామ్‌లో మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మాజీ ఆ ఓఎస్డీ గుండమరాజు కల్యాణ్ కుమార్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు అరెస్ట్ చేశారు. తెలంగాణలోని భారత రాష్ట్ర సమితి ప్రభుత్వ హయాంలో జరిగిన రూ. 700 కోట్ల గొర్రెల పంపిణీ కుంభకోణంలో మనీ లాండరింగ్ జరిగిందన్న ఫిర్యాదులతో సోదాలు నిర్వహించారు. కల్యాణ్ ఇంట్లో పెద్ద ఎత్తున నగదు లభించింది. సోదాల తర్వాత కల్యాణ్ కుమార్ ను అరెస్టు చేసారు.
ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ హైదరాబాద్‌లో ఎనిమిది స్థలాలలో సోదాలు నిర్వహించింది, ఇందులో కల్యాణ్ కుమార్ ఇల్లు కూడా ఉంది. కల్యాణ్ ఇంట్లో ఈడి అధికారులు భారీ మొత్తంలో నగదు, పలు డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకున్నారు. నగదు లెక్కించడానికి నోటు లెక్కింపు మెషీన్లను కూడా ఉపయోగించారు. కల్యాణ్ కుమార్, తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు ఓఎస్డీగా ఉన్న సమయంలో, గొర్రెల పంపిణీ పథకంలో అవినీతికి పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయి. అతను ఇతర అధికారులు , మధ్యవర్తులతో కలిసి నిధుల దుర్వినియోగం చేసినట్లు ACB ఆరోపించింది.
తెలంగాణలో BRS ప్రభుత్వం 2017లో పేద గొల్ల కుటుంబాల ఆర్థిక స్థితిని మెరుగుపరచడానికి గొర్రెల పంపిణీ పథకాన్ని ప్రవేశపెట్టింది. ఈ పథకం కింద, గొల్ల కుటుంబాలకు గొర్రెలు మరియు పొట్టేళ్లను సబ్సిడీ రేట్లతో అందించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. అయితే, ఈ పథకంలో భారీ అవినీతి జరిగినట్లు ఆరోపణలు రావడంతో, తెలంగాణ యాంటీ-కరప్షన్ బ్యూరో దర్యాప్తు చేపట్టింది. ACB ప్రాథమిక దర్యాప్తులో ఈ



స్కామ్‌లో సుమారు రూ. 700 కోట్ల నిధులు దుర్వినియోగమైనట్లు తేలింది.
నకిలీ బ్యాంకు ఖాతాలు మరియు షెల్ వెండర్ల ద్వారా నిధులు మళ్లించారు. గొర్రెల కొనుగోలు, రవాణా, పంపిణీలో అక్రమాలు జరిగాయని గుర్తించారు. ఇన్వాయిస్‌ల నకిలీ తయారీ, గొర్రెలకు ఉపయోగించే ఇయర్ ట్యాగ్‌ల డూప్లికేషన్, రవాణా కోసం అనధికార వాహనాల వినియోగం వంటి అక్రమాలు జరిగాయని కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ నివేదికలో వెల్లడయింది. 2024 మే 31న, %ూజదీ% కల్యాణ్ కుమార్‌ను, తెలంగాణ స్టేట్ లైవ్‌స్టాక్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ %జజుూ% సబావత్ రామచందర్‌ను రూ. 2.1 కోట్ల నిధుల దుర్వినియోగం కేసులో అరెస్టు చేసింది. ఆ కేసులో బెయిల్ పై వచ్చారు. ఓఎస్డీని అరెస్టు చేయడంతో అందరి దృష్టి తలసానిపై పడింది. తలసాని శ్రీనివాస్ యాదవ్ 2019 నుండి %దీ=ూ% ప్రభుత్వంలో జంతు సంవర్ధక శాఖ మంత్రిగా పనిచేశారు. ఈ స్కామ్ ఆయన మంత్రిగా ఉన్న సమయంలో జరిగింది ప్రస్తుతం తలసాని శ్రీనివాస్ యాదవ్‌పై నేరుగా ఎటువంటి కేసు లేదు. కానీ అతని మాజీ %ూుణ% కల్యాణ్ కుమార్ , ఇతర అధికారుల అరెస్టు కారణంగా ఆయన పేరు తరచూ చర్చల్లోకి వస్తోంది.



## విద్యార్థులకు ఉచితంగా స్పోర్ట్స్ సూట్, షూస్

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**
తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర విద్యా వ్యవస్థలో కీలక సంస్కరణలు చేసింది. రాష్ట్రంలోని విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యను అందించేందుకు అవసరమైన చర్యలు చేపట్టింది. అలానే విద్యార్థుల కోసం అనేక రకాల కార్యక్రమాలు అమలు చేస్తోంది. కార్పొరేట్ స్కూళ్లకు ధీటుగా ఉండేలా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను నిర్మిస్తుంది. ఈ పాఠశాలలో అన్ని హంగులు కల్పించేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. ఇదిలా ఉంటే తాజాగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. విద్యార్థులందిరికీ ఉచితంగా స్పోర్ట్స్ షూస్ , సూట్ ఇవ్వాలని నిర్ణయించింది.
రాష్ట్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో చదివే విద్యార్థినిలకు ప్రభుత్వం శుభవార్త చెప్పింది. కేజీవీబీల్లో చదివే విద్యార్థినిలకు స్పోర్ట్స్ సూట్, షూస్ ఉచితంగా ఇవ్వాలని నిర్ణయించింది. ప్రభుత్వ నిర్ణయం వల్ల లక్ష మంది విద్యార్థులకు లబ్ధి చేకూరనుంది. పాఠశాల విద్యా అధికారులు ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను ప్రారంభించారు. సమగ్ర శిక్ష పీఏబీలోనూ కేంద్రం దీనికి అనుమతి ఇచ్చింది. దీనికి అయ్యే ఖర్చులో కేంద్ర ప్రభుత్వం 60 శాతం ఇవ్వనున్నది. సర్కార్ నిర్ణయం పట్ల విద్యార్థినులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**ఇక తెలంగాణ ప్రభుత్వం విద్యా వ్యవస్థలో అనేక సంస్కరణలకు శ్రీకారం చుట్టింది**
దీనిలో భాగంగా ఐటీఐ కళాశాలను రతన్ టాటా కంపెనీతో అనుసంధానం చేసి.. అడ్వాన్స్ ట్రేడ్ సెంటర్లుగా మారుస్తున్నారు. అలానే రూ. 200 కోట్లు ఖర్చుతో.. సుమారు 20-25 ఎకరాల సువిశాల ప్రాంగణంలో యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణ పనులు చేపట్టింది. అలానే రాజన్న ఆలయంలో వేదాలకు సంబంధించిన ఆల్ ఇండియా పరీక్షలు నిర్వహించారు. ఇక రానున్న భవిష్యత్తులో వేములవాడ ప్రాంతంలో మరిన్ని విద్యా సంస్థలను ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం ప్రకటించిన సంగతి తెలిసిందే.
హాస్టల్ విద్యార్థుల కోసం డైట్, కాస్మోటిక్ ఛార్జీలను పెంచింది. అలానే ప్రీప్రైమరీ తరగతులను ఏర్పాటు చేసింది. ఇక ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివే వారికి ఉచితంగా పుస్తకాలు, బ్యాగ్, షూస్, మధ్యాహ్న భోజనం వంటి కార్యక్రమాలను అమలు చేస్తోంది. ప్రభుత్వ కృషి వల్ల ఈ సంవత్సరం గవర్నమెంట్ స్కూళ్లో జాయిన్ అయిన విద్యార్థుల సంఖ్య భారీగా పెరిగింది. రానున్న రోజుల్లో మరింత మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరతారని అధికారులు చెబుతున్నారు.



## నాగార్జున సాగర్ వద్ద ఉప్పొంగుతున్న కృష్ణమ్మ

- నాగార్జున సాగర్ ఉప్పొంగి ప్రవహిస్తోంది
- నాగార్జున సాగర్ లో పూర్తి స్థాయి నీటి మట్టానికి నీరు చేరుకుంది
- దాదాపు 18 ఏళ్ల తర్వాత జులై నెలలో సాగర్ పూర్తి స్థాయిలో నిండిపోయింది
- ఎగువన కురుస్తున్న భారీ వర్షాలతో వరద భారీగా నమోదవుతోంది
- దీంతో ప్రస్తుత సాగర్ పూర్తి స్థాయి నీటిమట్టం 590 అడుగులకు చేరింది
- మొత్తం 8 గేట్లు 8 ఫీట్లు పైకి ఎత్తి 68 వేల క్యూసెక్కుల నీరు దిగువకు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**
నాగార్జున సాగర్ ఉప్పొంగి ప్రవహిస్తోంది. ఈ ఏడాది జులై పూర్తయ్యే నాటికే నాగార్జున సాగర్ లో పూర్తి స్థాయి నీటి మట్టానికి నీరు చేరుకుంది. దాదాపు 18 ఏళ్ల తర్వాత జులై నెలలో సాగర్ పూర్తి స్థాయిలో నిండిపోయింది. తాజాగా ఎగువన కురుస్తున్న భారీ వర్షాలతో వరద భారీగా నమోదవుతోంది. దీంతో నాగార్జునసాగర్ లో నీటిమట్టం క్రమంగా పెరిగిపోయింది. దీంతో ప్రస్తుత సాగర్ పూర్తి స్థాయి నీటిమట్టం 590 అడుగులుగా ఉండగా.. ప్రస్తుతం 586.20 అడుగులకు చేరుకుంది. దీంతో ప్రాజెక్టు 26 క్రస్ట్ గేట్లను ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు అధికారులు.
ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది జులై పూర్తయ్యే నాటికే నాగార్జున సాగర్ లో పూర్తి స్థాయి నీటి మట్టానికి నీరు చేరుకుంది. దీంతో తెలంగాణ మంత్రులు 14 గేట్లు ఎత్తి నీటిని కిందకు విడుదల చేశారు. జులైలోనే నాగార్జున సాగర్ నిండటం 18 ఏళ్ల తర్వాత ఇదే తొలిసారి కావడం విశేషం. దీంతో నాగార్జున సాగర్ ను సందర్శించిన తెలంగాణ మంత్రులు.. మొత్తం 8 గేట్లు 8 ఫీట్లు పైకి ఎత్తి 68 వేల క్యూసెక్కుల నీరు దిగువకు విడుదల చేశారు.
ఈ మేరకు 10, 11, 12, 13, 14, 15, 16, 17 గేట్లు ఎత్తారు. ఈసారి మహారాష్ట్ర, కర్ణాటక సహా రాష్ట్రంలోనూ భారీ వర్షాలు కురుస్తుండడంతో జలాశయానికి భారీగా ఇన్ ఫ్లో కొనసాగుతోంది. సాగర్ వద్ద కృష్ణమ్మ ఉరకలెత్తి ప్రవహిస్తున్న నేపథ్యంలో ఆ పరవళ్లను చూసేందుకు పర్యాటకులు అధిక సంఖ్యలో తరలివస్తున్నారు. ఈ క్రమంలో నాగార్జున సాగర్ లో జల సందడి నెలకొంది. మరోవైపు శ్రీశైలం క్యాచ్ మెంట్ ఏరియాలో భారీ వర్షాల పడటం వలన శ్రీశైలం డ్యామ్ ఇప్పటికే పూర్తి స్థాయి నీటి మట్టానికి చేరుకున్నట్లు అధికారులు తెలిపారు. ఇప్పటికే ఓ సారి గేట్లు ఓపెన్ చేసి నీటిని దిగువకు విడుదల చేశారు. తాజాగా వస్తోన్న వరద ప్రవాహంతో 8 రేడియల్ క్రస్టు గేట్లను పది అడుగుల మేర ఎత్తి, నీటికి కిందకు వదులుతున్నట్లు అధికారులు పేర్కొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
గురువారం
31.07.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com


## మాతృశ్రీ హాస్పిటల్ ప్రారంభోత్సవం



**పెద్ద అంబర్పేట్, విశాలభారతి:** రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్మెట్ మండలం రవి నారాయణ రెడ్డి కాలనీ ఫేస్- 2 నందు సురేష్ నాయక్ పుష్ప ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన మాతృశ్రీ హాస్పటల్ ను సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ అందోజు రవీంద్ర చారి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డి, పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ సిపిఐ పార్టీ మాజీ కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్, రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యులు సిపిఐ పార్టీ మాజీ కౌన్సిలర్ అజ్మీర హరి సింగ్ నాయక్, ఆర్ఎన్ఆర్ వన్ శాఖ కార్యదర్శి వేషాల నరసింహ, ఆవుల యాదగిరి, బన్నీ తదితరులు పాల్గొన్నారు.





## పెండింగ్ పనులకు నిధులు ఇవ్వండి

### జెడ్ సికి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి విజ్ఞప్తి

**రాజేంద్రనగర్, విశాలభారతి:** పెండింగ్ లో ఉన్న పనులకు, అవసరం ఉన్న చోట ఎస్టిమేషన్ చేసిన దాదాపు 250.05 లక్షల రూపాయల విలువగల సీసీ రోడ్డు పనులను, డివిజన్ పరిధిలోని పెండింగ్ లో ఉన్న రోడ్లు త్వరగా మంజూరు అయ్యే విధంగా చూడాలని చార్మినార్ జోనల్ కమిషనర్ వెంకన్నను కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. బుధవారం ఆయనను కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందజేశారు. సరైన రోడ్డు లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ప్రతిపాదనలు పంపిన పనులను త్వరగా మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.



## యువజన కాంగ్రెస్ నాయకులకు 20శాతం సీట్లను కేటాయించాలి

### యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి

**పెద్ద అంబర్పేట్, విశాలభారతి:** తెలంగాణ రాష్ట్రంలో రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ నాయకులకు 20 శాతం సీట్లను కేటాయించాలని ఏఐసిసి ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ కి, తెలంగాణ రాష్ట్ర పిసిసి అధ్యక్షులు ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ లను తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు జక్కిడి శివ చరణ్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా శివ చరణ్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో పార్టీ బలోపేతానికి కృషిచేసిన అర్హత గల యువజన కాంగ్రెస్ నాయకులకు తగిన గుర్తింపు ఇచ్చి సీట్ల కేటాయింపులో సముచిత స్థానం కల్పిస్తామని ఎఐసిసి ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, మహేష్ కుమార్ గౌడ్ హామీ ఇవ్వడం జరిగింది అని అన్నారు. జులై 31వ తేదీ నుండి వారం రోజులపాటు రాష్ట్ర పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ నేతృత్వంలో ఏఐసీసీ ఇన్చార్జి మీనాక్షి నటరాజ్ పాదయాత్ర శ్రమదానం కార్యక్రమం చేపట్టనున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ విధి విధానాలను ప్రజల్లోకి మరింత లోతుగా తీసుకెళ్లడంలో పార్టీని సంస్థగతంగా మరింత బలోపేతం చేయడంలో యువజన కాంగ్రెస్ నాయకులు అందరూ భాగస్వాములై పాదయాత్రను విజయవంతం చేయడం యువజన కాంగ్రెస్ లకే సొంతమని తెలియజేశారు.



## టీఆర్ ఫిల్లింగ్ స్టేషన్‌ను ప్రారంభించిన ఝాన్సిరెడ్డి

**దేవరుప్పుల, విశాలభారతి:** మండలం,రామచంద్రపురం క్రాస్ కొలుకొండ గ్రామంలో టీఆర్ సంస్థకు చెందిన నూతన ఫిల్లింగ్ స్టేషన్‌ను ప్రారంభించిన టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సిరెడ్డి. ఈ ఫిల్లింగ్ స్టేషన్‌ను పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన ప్రముఖ వ్యవసాయ వేత్త మారేటి మల్లారెడ్డి ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఝాన్సిరెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత అభివృద్ధికి ఇటువంటి సేవా కేంద్రాలు కీలకమని,నాణ్యమైన ఇంధన సౌకర్యాలు అందుబాటులోకి రావడం ఆనందంగా ఉందని,ఈ ఫిల్లింగ్ స్టేషన్ స్థాపనతో స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని,ఇలాంటి పరిశ్రమల ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలపడుతుందని,ఈ ప్రయోజనాలను ప్రజలకందించేందుకు ముందుకొచ్చిన మారేటి మల్లారెడ్డి గారిని అభినందిస్తున్నానని తెలిపారు. అనంతరం ఫిల్లింగ్ స్టేషన్ యజమానులు ఝాన్సీరెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల,గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు,రైతు సంఘాల ప్రతినిధులు,యువజన నాయకులు,ప్రజలు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మామూలు మరిగిన పోలీసులు!



- నందిపేట్ లో వ్యాపారుల నుంచి దర్జాగా వసూళ్లు
- ఇద్దరు కానిస్టేబుళ్లు, హెూంగార్డులపై తీవ్ర ఆరోపణలు
- వారిపై ఫిర్యాదులు వచ్చినా కనిపించని చర్యలు

**ఆర్మూర్, విశాలభారతి:** పోలీసు ఉద్యోగాన్ని అడ్డం పెట్టుకొని నందిపేట్ పోలీస్ స్టేషన్ కు చెందిన ఓ ఇద్దరు కానిస్టేబుళ్లు హెూంగార్డులు బహిరంగ వసూళ్లకు పాల్పడుతున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. మామూళ్లకు మరిగిన ఈ పోలీసులు వ్యాపారులను వదలడం లేదని, బెదిరించి డబ్బులు వసూళ్లకు పాల్పడుతుండటం పట్ల నందిపేట్ వ్యాపారులు ఆవేదన చెందుతున్నట్లు తెలుస్తోంది. వీరిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదులు అందిన చర్యలు తీసుకోవడం లేదని ఫిర్యాదులు చేసిన వ్యాపారులు విమర్శిస్తున్నారు. మండలంలో ఎక్కువ బిజినెస్ జరిగే వ్యాపారులను టార్గెట్ చేసి తరచుగా మామూలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది. వ్యాపారం చేసే యజమానులు బాధితులుగా ఉన్నారని సమాచారం.

మామూలు అందుకుంటున్నారని స్టేషన్లో చర్చ జరుగుతుంది. వాహనాల తనిఖీల సమయంలో కూడా నిబంధనలు పాటించని వాహనదారుల నుంచి డబ్బులు దండుకున్నట్లు వినికిడి. సదరు కానిస్టేబుళ్లు హెూంగార్డులు రోజువారీగా వసూలు చేసి రాత్రుల్లో జల్సాలు చేసుకోవడానికి మండల కేంద్రంలో ఓ గదిని అద్దెకి తీసుకున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. అయితే వీరి ఆగడాల సుతిమించిన విషయం పోలీస్ స్టేషన్ వరకు రావడంతో ఎస్సై వీరిని మందలించినట్లు సమాచారం.

## త్వరలో జరగనున్న పాదయాత్ర పై సమీక్ష సమావేశం



**ఆర్మూర్, విశాలభారతి:** తెలంగాణలో ఏఐసిసి ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆగస్టు 2 3 తేదీలలో చేపట్టబోయే పాదయాత్ర మరియు సమాధానం గురించి బుధవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి అధ్యక్షతన ఆర్మూర్ పట్టణంలోని సి కన్వెన్షన్ హాల్లో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. మహేష్ కుమార్ గౌడ్ నేతృత్వంలో రెండు రోజులు శనివారం పాదయాత్ర ఆదివారం శ్రమదానం మరియు ఉమ్మడి నిజాంబాద్ జిల్లా ముఖ్య నాయకుల సమావేశం అర్గుల్ రోడ్డు వెళ్లే మార్గంలో యమున గార్డెన్లో జరుగుతుంది. ఈ కార్యక్రమం ఆలూరు నుంచి ప్రారంభమై ఆర్మూర్ పట్టణం వరకు పాదయాత్ర చేస్తూ స్థానిక ప్రజల సమస్యలు తెలుసుకుంటారు. అదే రోజు రాత్రికి ఆర్మూర్ పట్టణం సీ కన్వెన్షన్ హాల్లో బస చేసి శ్రమదానంలో పాల్గొంటారు. పాదయాత్ర చేయనున్న గ్రామాలు ఆలూరు మండలం కేంద్రం నుండి గగ్గుపల్లి, ఇస్సపల్లి, ఆర్మూర్ పట్టణం పెద్ద బజార్ మీదుగా పాత బస్టాండ్ వరకు కొనసాగుతుంది. స్థానిక సమస్యలు తెలుసుకుని పార్టీ బలోపేతానికి ఈ పాదయాత్ర ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సీడ్ కార్పొరేషన్ చైర్మన్ సంకట అన్వేష్ రెడ్డి, తెలంగాణ పిసిసి జనరల్ సెక్రెటరీ నరేష్ జాదవ్, ఆర్మూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ పొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి, మాజీ నిజామాబాద్ గ్రంథాలయ చైర్మన్ మారా చంద్రమోహన్, పట్టణ మరియు మండల అధ్యక్షుడు సాయిబాబా గౌడ్ ,మంద మహిపాల్ ,భూమేష్ రెడ్డి, చిన్నారెడ్డి ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలి

### డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ రాములు




**రాజేంద్రనగర్, విశాలభారతి:** విద్యార్థులు చిన్నప్పటినుంచి క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు పెంపొందించుకొని ఉన్నతంగా ఎదిగి అందరికీ ఆదర్శంగా నిలవాలని డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ రాములు సూచించారు. అధ్యాపకులు, తల్లిదండ్రుల ఆకాంక్షలు నెరవేర్చాలన్నారు. బుధవారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని హైదర్గూడ శ్రీ చైతన్య పాఠశాలలో విద్యార్థులు ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికల వేడుకను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా మొత్తం 48 మంది విద్యార్థులు ఎన్నికల్లో పాల్గొనగా 16 మంది విద్యార్థులు ఎన్నికయ్యారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నల్లకుంట పోలీస్ స్టేషన్ డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ రాములు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. నాయకత్వ లక్షణాలు, అంకిత భావం, విధేయత, సమాజానికి సేవ చేయడం అంశాలను విద్యార్థులు బాల్యం నుంచే అలవర్చుకోవాలని తెలియజేశారు.

బాల్యం నుంచే ఉన్నత లక్ష్యాలను కలవచ్చుకొని వాటిని సాధించుకోవాలని సూచించారు. విద్యార్థులు భావిభారత పౌరులుగా ఎదిగి సమాజానికి సేవ చేయాలన్నారు. ఈ వేడుకలో విద్యార్థులు తమ కొత్త బాధ్యతలను స్వీకరిస్తామని, పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.

ఈ కార్యక్రమంలో మెహిదీపట్నం జోన్ ఏజీఎం కృష్ణ, ఆర్ఐ చక్రి, ప్రైమరీ కోఆర్డినేటర్ అఖిల్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ కే దాస్, డీన్ నరేష్, ఐపిఎల్ ఇన్చార్జ్ యాదగిరి, సి బ్యాచ్ ఇంచార్జెస్ సరలజ , అసిస్టెంట్ డీన్ శ్రవణ్, టెన్త్ ఇంచార్జ్ మురళి, సీసీ ఇన్చార్జి ఆర్తి, సంగీత, పీఈటి తరుణ్, మార్కండేయ, క్యాంపస్ ఏవో మహేష్, ఏవి రావు ,బోధన, బోధనేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
గురువారం
31.07.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com
vishalabharathi Telugu Daily


## దేవాలయ పనులను పరిశీలించిన మాజీ కౌన్సిలర్



**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**
రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్మెట్ మండలం పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ నాలుగో వార్డు శాంతినగర్ నందు నూతనంగా నిర్మిస్తున్నటువంటి శ్రీ శ్రీ శ్రీ పోచమ్మ దేవాలయం నిర్మాణం పనులను స్థానిక మాజీ కౌన్సిలర్ వడ్డేపల్లి విద్యా విజేందర్ రెడ్డి బుధవారం ఉదయం దేవాలయ పనుల పరిశీలన చేయడం జరిగింది, దేవాలయం పనులను ఆగస్టు 17 లోగా పూర్తి చేసి అమ్మవారి ఆలయమును ప్రారంభోత్సవం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శాంతినగర్ కాలనీవాసులు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బోనాలకు మంత్రులను ఆహ్వానించిన వజ్రేష్ యాదవ్





**బోడుప్పల్, విశాలభారతి:**
బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ లో 3 తేదీ బోనాల పండుగ సందర్భంగా రాష్ట్ర మంత్రులు దుద్దిల శ్రీధర్ బాబు ,కొండా సురేఖలను వారి నివాసంలో కలిసి బోనాల పండుగకు రావలసిందిగా ఆహ్వానించిన మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంఛార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ ,బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు పోగుల నర్సింహా రెడ్డి ,బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ ,బి బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్ , మాజీ కార్పొరేటర్ చీరాల నర్సింహా తదితరులు పాల్గొన్నారు.



# సమీక్ష సమావేశం నిర్వహించిన ఝాన్సీ రెడ్డి

**దేవరుప్పుల, విశాలభారతి:**
మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో స్థానిక నాయకులతో సమీక్ష సమావేశాన్ని ముఖ్యఅతిథిగా పాల్గొని నిర్వహించిన టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి ఝాన్సీరాజేందర్ రెడ్డి ఈ సందర్భంగా ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీకి పాలకుర్తి ప్రజలు స్థానిక ఎన్నికల్లో మరో అవకాశం ఇవ్వాలని భావిస్తున్నారు. ఈసారి స్థానిక ఎన్నికల్లో ప్రతి గ్రామంలో కాంగ్రెస్ జెండా ఎగరాలన్నదే మా లక్ష్యం. మీకున్న నాయకత్వ నైపుణ్యాన్ని, ప్రజలతో మమేకమయ్యే విధానాన్ని ఉపయోగించి ప్రజల్లో విశ్వాసం పెంచాలి. మహిళలు ఎన్నికలలో కీలకపాత్ర పోషించాలి. మీ క్షేత్ర స్థాయి పని పార్టీ విజయానికి మూలసాధనం. మహిళల సమస్యలను, సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రజల మధ్య చైతన్యం తీసుకురావాలి. యువతే మార్పుకు నాంది. మీలోని ఎనర్జీని కాంగ్రెస్ పార్టీకి అంకితం చేస్తే పార్టీ పునఃస్థాపన సాధ్యం. మహిళా మరియు యువజన విభాగాలకు ప్రత్యేక బాధ్యతలు అప్పగించడం అవసరమైన రిసోర్సులు, నాయకత్వ మార్గదర్శనం అందించేందుకు పార్టీ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని శ్రీమతి ఝాన్సి రాజేందర్ రెడ్డి, హామీ ఇచ్చారు. ఈ సమీక్ష సమావేశం పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపిందని, మండల స్థాయిలో కాంగ్రెస్ శక్తిని గణనీయంగా పెంచిందని కార్యకర్తలు వ్యక్తం చేశారు. ఈ సమావేశానికి మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మహిళా అధ్యక్షులు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# అంతర్జాతీయ స్థాయిలో హైదరాబాద్ అమ్మాయి ఘన విజయం



**మల్కాజిగిరి, విశాలభారతి:**
భారత్ యువ సంచలనం, హైదరాబాద్‌కు చెందిన కలగొట్ల వెన్నెల మరోసారి భారత ఖ్యాతిని అంతర్జాతీయ వేదికపై నిలిపింది. బ్యాడ్మింటన్ ఆసియా జూనియర్ ఛాంపియన్‌షిప్‌లో ఆమె ప్రతిభను చాటుతూ కాంస్య పథకం సాధించింది. ఈ విజయం దేశవ్యాప్తంగా ప్రశంసలు అందుకుంటోంది. కలగొట్ల వెన్నెల ప్రదర్శనపై భారత బ్యాడ్మింటన్ ప్రధాన కోచ్ పుల్లెల గోపీచంద్ అభినందనలు తెలిపారు. ఆమె కృషి, నైపుణ్యం మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పుల్లెల గోపీచంద్ మాట్లాడుతూ, వెన్నెల లాంటి యువ క్రీడాకారులు దేశ భవిష్యత్తుకు ఆశాజనకంగా నిలుస్తున్నారు అని పేర్కొన్నారు. అంతకుముందు తెలంగాణ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు చాముండేశ్వరినాథ్, పుల్లెల గోపీచంద్ తల్లి సుబ్బరావమ్మలను వెన్నెల తండ్రి శ్రీనివాసరెడ్డిలు కలిసి అభినందనలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో బ్యాట్మింటన్ అసోసియేషన్ ఆఫ్ హైదరాబాద్ జనరల్ సెక్రెటరీ కానూరి వంశీధర్ తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇల్లుకు భూమి పూజ

### పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్

**చౌటుప్పల, విశాలభారతి:**
పట్టణ పరిధిలో ఉన్న తాళ్లసింగారం గ్రామంలోని రెండవ వార్డులో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇల్లుకి సుక్క కృష్ణ సుజాత భూమి పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన చౌటుప్పల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్ తదనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే నిరుపేదల ప్రభుత్వం అని అయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ శాఖ అధ్యక్షులు దొనకొండ కృష్ణ,గ్రామ ప్రధాన కార్యదర్శి మట్టపల్లి శ్రీశైలం,కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యదర్శి సుక్క నరసింహ,సీనియర్ నాయకులు దొనకొండ బాలయ్య,మాజీ ఎంపీటీసీ మందారి మార్క్,సర్పెల్లి మారయ్య,కొమ్ము లక్ష్మయ్య,సుక్క కృష్ణ,సుక్కరామచంద్రం తదితరులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే

**మునుగోడు, విశాలభారతి:**
ఊకోండి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు మేడి యాదయ్య బి యాదమ్మ కుమారుడు నవీన్ – పల్లవి వియస్ పులిపలుపులఫంక్షన్ హాల్ లో బుధవారం వివాహ మహోత్సవానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మందుల సత్యం మండల సంయుక్త కార్యదర్శి మదనబోయిన పరమేష్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మేడి చంద్ర స్వామి మాజీ ఎంపీటీసీ పోలగోని సైదులు మాజీ సర్పంచ్ గజ్జల బాలరాజ్ సోషల్ మీడియా కన్వీనర్ దోటి కరుణాకర్ బిఆర్ఎస్ నాయకులు ఓరుగంటి శంకర్ పగిళ్ల రాము తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా పుట్టినరోజు వేడుకలు

**ఆర్మూర్, విశాలభారతి:**
నందిపేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంద మహిపాల్ పుట్టినరోజు వేడుకలను మండల కేంద్రంలో బుధవారం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు. జన్మదినం సందర్భంగా సుఖీభవ హాస్పిటల్ లో రెడ్ క్రాస్ సొసైటీ వారికి యువకులు రక్తదానం చేశారు. మహిపాల్ ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏం సి డైరెక్టర్ పెంట ఇంద్రుడు, గొజ్జి రాజేందర్, ఇ సుబ్, దమ్మాయి శీను, వైయస్ గంగాధర్, కాంతం చిన్నయ్య, ప్రభుదాస్, దశరథ్, రెడ్డి గారి నిఖిల్, తిరుమల శివ తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధి పనులు పరిశీలించిన కార్పొరేటర్ కళ్లెం

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**
ఎల్బీనగర్ నియోజకవర్గం హయత్ నగర్ డివిజన్ లోని యశోద ఎంక్లవ్ లో నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులను స్థానిక హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి అధికారులతో కలసి పరిశీలించారు. ఈ సందర్బంగా కార్పొరేటర్ మాట్లాడుతూ...

సీసీ రోడ్ల నిర్మాణ పనుల్లో కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణాలు పాటించే విధంగా ఎప్పటికప్పుడు అధికారుల పర్యవేక్షణ ఉండాలని కార్పొరేటర్ తెలిపారు. ఈ కార్యక్రమం లో ఏఇ హేము నాయక్, డివిజన్ ప్రధాన కార్యదర్శి ఎర్రవెలి సత్యనారాయణ, బీజేవైఎం నాయకులు అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No - APTEL/2010/32877.